# 2

# దేవుని కొరకు ఖైదీలు

## 2 కొరింథీయులకు 2:14-17

"మేము దేవుని వాక్యమును కలిపి చెరిపెడు అనేకులవలె ఉండక, ..." (2:17).

చాలా సంవత్సరముల క్రిందట నవంబరు నెల చలికాలంలో ఒక రోజున అమెరికా ప్రసిడెంటు ఎన్నికలకు గాను అభ్యర్థి సపోర్టు చేయువారికి సపోర్టు చేయనివారికి కడ సారి విజ్ఞప్తి చేస్తుండగా దానిని వినుటకు, చూచుటకు వచ్చిన వేలాదిమంది జనులలో నేను కూడ ఉన్నాను. అక్కడ చెప్పుచున్న సంగతులు నాకు కొంచెం గుర్తున్నాయి. ప్రత్యేకించి ఆ సంఘటన సృష్టించిన వాతావరణం ఎలా ఉందో నాకిప్పటికీ గుర్తుంది. అక్కడ ప్రతివిషయము చాలా జాగ్రత్తగా పరిశీలించబడుచున్నది, ఎందుకనగా అక్కడ సపోర్టు చేయనివారికి, చేసేవారికి కూడ, "విజయము" కొద్ది సేపట్లో ప్రత్యక్షం కానుంది. కొన్ని మిలియన్ల ప్రజలు టెలివిజన్ ముందుండి, ఆఖరి క్షణముల ఫలితము కొరకు ఆ రోజు సాయంత్రం ఎదురుచూస్తూ ఉన్నారని ఎర్పాటు చేసినవారికి తెలుసు. వారు ఎవరు గెలుపొందినారో ఆ వార్తను అందించడానికి సిద్ధముగా ఉన్నారు. అపజయం పొందినవారితో జోక్యం చేసుకోడానికి ఎవరూ యిష్టపడరని వారికి తెలుసు.

గెలుపు పొందినవారితో ఉండుటకు "ముఠా" మనస్తత్వం నడిపిస్తుందని అనుభవజ్ఞులకు తెలుసు. వారి పక్షమున ఉండదగిన రిస్క్ మనము తీసికొనుటకు ముందుగా, గెలుపు పొందడానికి కావలసినంత విలువైన కారణములు వారికి ఉన్నాయని మనం తరుచుగా ఒప్పింపబడాలి. అపజయ కారణములు మనలను అంతగా అపీలు చేయవు.

మనము సాధారణముగా సంఘములో విజయ సూచనలను చూచుటకు యిష్టపడతాం. సమర్పించుకొన్న క్రైస్తవులకు మరియు సమర్పణను కావించుకొనని వారికి ఇద్దరికి కూడ విజయాకాంక్ష అంటురోగంలా అంటిపెట్టుకుని ఉంటుంది. తత్ఫలితంగా, ఒక మంచి వాతావరణాన్ని నెలకొల్పడానికి మనం యత్నిస్తాం. అభివృద్ధిని అంచనా వేయగల ప్రతిదానిపై దృష్టి నిలిపి విజయం ఇక దగ్గరగా ఉందని ప్రత్యేకించి చూపుటకు యిష్టపడుతాం. మనము ఈ సంవత్సరపు హాజరు పట్టికను, గత సంవత్సరముతో పోల్చి చూస్తాం. అందుకు తగినట్టుగా లెక్కలను, మరియు సంఘము యొక్క ఆస్తి అధికమైనట్టు చూపుతాం. ఈ విజయ సూచనల ద్వారా మన కార్యక్రమము ప్రయోజనము కోల్పోలేదని విజయమునకు కావలసిన యితర సూచనలను చూపి మనలను ఉత్యేజపరుచుకొన చూస్తాం.

మనము సాధారణముగా విజయములయందు సంతోషించుచుతుంటామని 14వ వచనం తెలుపుతుంది: "... ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము." విజయమువలన మనకు కలిగే ఉత్సాహమును పౌలు

పంచుకొనుచున్నాడు. కొన్నిసార్లు, మన అనుభవమునకు తగిన మాటలే పౌలు మాటల్లో ఉన్నాయి: "దేవునికి స్తోత్రము" (పోల్చు రోమీయులకు 6:17; 7:25). క్రీస్తునందు దేవుడు చేసినదానివలన కలిగే భక్తి పూర్వకమైన భీతి భావనను ఈ సరళమైన ఆశ్చర్యార్థకం తెలుపుతుంది. కేవలం ఆశ్చర్యపడునట్టు చెప్పడం చాలినంతగా ఉన్నప్పుడు యిలాంటి ఆశ్చర్యకరమైన భావం విశ్వసనీయతగల క్రైస్తవ్యంలో చేర్చబడిందనడములో క్రొత్త నిబంధన ఎలాంటి సందేహమునకు చోటివ్వలేదు. ఈ కారణమును బట్టియే ఆది క్రైస్తవులు తరుచుగా పాడుటకు ప్రేరేపింపబడినారు. పౌలు యిలా చెప్పినప్పుడు పౌలు యొక్క ఆశ్చర్య భావముతో వారు పాలుపొందారు, "మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము ..." (2 కొరింథీయులకు 2:14) అని పౌలు చెప్పినప్పుడు, పౌలు యొక్క ఆశ్చర్య భావములో వారు పాలుపొందారు.

## విజయం పొందిన క్రైస్తవ్యం

పౌలు క్రైస్తవుల విజయమును వన్నెవన్నెలుగా వర్ణించినాడు: "మనలను ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము. ..." ఇటువంటి విజయోత్సవ ఊరేగింపు విధానము పూర్వకాలపు రోమీయులనుండి సంక్రమించినది. యుద్ధము ముగిసిన తరువాత విజయోత్సవముతో కిరీటములు ధరించి యింటికి తిరిగి వచ్చేవారు, వారు విజయమును అందరికి ప్రదర్శించేవారు. యుద్ధమునుండి యింటికి తిరిగివస్తునప్పుడు వారివెంట తెచ్చిన యుద్ధ ఖైదీలు మరియు దోపుడు సొమ్ము విజయానికి ప్రతీకగా ఉన్నాయి. కాబట్టి, దేవునికి తనదైన విజయోత్సవ ఊరేగింపు ఉందని పౌలు గట్టిగా ప్రకటించాడు. దేవుడు తన ప్రజలను విజయోత్సవముతో నడిపిస్తున్నది, ఒక ఉన్నతాధికారి లేదా జనరల్ పట్టణము వెంట విజయోత్సవముతో నడుచుటవంటిది.

విజయమును గూర్చిన సూచనలు క్రొత్త నిబంధనలో తరుచుగా కనిపిస్తూ ఉంటాయి. 14వ వచనములో (*thriambeuo*) "మనలను విజయోత్సవముతో ఆయన నడిపిస్తాడు" అనే పదం కొలస్సీయులకు 2:15నందు, సిలువయందు క్రీస్తు సాధించిన విజయమును గూర్చి, "ఆయన ప్రధానులను అధికారులను నిరాయుధులనుగాచేసి, సిలువచేత *విజయోత్సవముతో వారిని* పట్టి తెచ్చి బాహాటముగా వేడుకకు కనుపరచెను" అని ప్రస్తావించినప్పుడు వాడబడింది. విజయము ముందుగానే నిర్ణయించబడినట్టు నిరీక్షణగలవారమై మనము యుద్ధ పోరాటమును చేయుచున్నాము.

క్రీస్తు సాధించిన విజయమును గురించి పౌలు పత్రికలలో ఎక్కువగా ప్రస్తావించబడింది. క్రీస్తు పునరుత్థానమును బట్టి అతడు చేసిన నిర్ణయం ఏమనగా, "మన ప్రభువైన యేసు క్రీస్తు మూలముగా మనకు విజయమును అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక" (1 కొరింథీయులకు 15:57). విజయమును గూర్చిన వాగ్దానం, అందమైన చక్కని పదజాలముతో క్రీస్తు విజయమును గురించి రోమీయులకు 8:37లో తెలియజేయునట్టు పౌలుని నడిపించింది: "అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయమును పొందుచున్నాము." ఇది విజయోత్సవమైన క్రైస్తవ్యం. కావున పౌలు ఒకసారికంటే ఎక్కువగా "దేవునికి స్తోత్రము!" అని చెప్పడం జరిగింది.

నిశ్చయతగల దేవుని చివరి విజయమును పౌలుతో మనము పాలుపొందాలని మన

పరిచర్యలు కోరుతున్నాయి. ఆశకంటె నిరాశ బహు సాంక్రామిక వ్యాధిలాంటిది. నిరాశ మనలను సేవచేయుటనుండి తప్పించి, యితరులకు నిరాశను పంచుతూ చెడు భావనలను కలిగించే "ముఠాను" తయారు చేసే అవకాశం ఉంది. విజయోత్సవముతో కూడిన ఊరేగింపులో పాలుపొందుట క్రైస్తవుని చిహ్నం.

## ఎటువంటి విజయోత్సవం?

ఎవరైనను 2వ కొరింథీను మొదటినుండి 2:14లో ఉద్ఘాటించిన విజయోత్సవమువరకు చదివినట్టయితే పౌలు చెప్పుకొంటున్న విజయోత్సవమును గురించి ఆశ్చర్యపోవచ్చు. ఆ భాగములోనే పౌలు తన పక్షమున వాదిస్తున్నాడు. అతడు చిత్తశుద్ధిగలవాడు కాదు, చపలచిత్తుడు అనే ఆరోపణలకు జవాబు చెప్పుకొంటున్నాడు. 1 కొరింథీయులకు 2:1-13లో, కొరింథు సంఘ పరిచర్యలో తనకు ఎదురైన అమితమైన బాధను స్మరణకు తెచ్చుకొన్నాడు. అతడు కొరింథీ పత్రికను, "నిండు శ్రమతోను మనోవేదనతోను ఎంతో కన్నీరు విడుచుచు" వ్రాసినాడు (2 కొరింథీయులకు 2:4). పౌలును మరియు పత్రికను చదివినవారు బాధను అనుభవించారు (2:2, 5). కొరింథీ సంఘములోని సమస్యలును, తీతును కలుసుకోలేక పోవుటవలనను మరియు వారివద్దనుండి సమాచారము లేనందునను అతడు బాధపడి అతని "మనస్సునకు నెమ్మది లేకుండెనని" చెప్పుకొన్నాడు. అతని పరిచర్యవలన అమితమైన ఆవేదన మరియు బాధపడుచున్న సమయములో 14వ వచనం ప్రశంసాయోగ్యమైన విజయపు వార్త వినిపించింది. ఆ సందర్భములోనే అతడు, "దేవునికి స్తోత్రము, మనలను నిరంతరము విజయోత్సవముతో నడిపించుచున్నాడు!" అని చెప్పుకొన్నాడు. కొరింథీనుండి వచ్చిన సమాచారమును గురించి అతని కథను 7:5 వరకు పౌలు ప్రస్తావించలేదు.

14వ వచనములో పౌలు ప్రస్తావించిన విజయము అసందర్భమైనదని, 2 మరియు 7 అధ్యాయములయందు సంఘమును గురించి పౌలు ఆవేదనను వివరించిన సమయంలోనే 2:14-7:4లో ఉన్నవాటిని వ్రాయలేదని, అవి వేరైన భాగముగానే ఉన్నాయని కొంతమంది బైబిలు విద్యార్థులు భావిస్తున్నారు. అందులో భావం మారుట గమనార్హం. ఈ వాక్యాలలో పలు విధాల చింత మరియు విజయోత్సవములు మిళితమై ఉన్నట్టు తెలియుటను బట్టి మనము ఆశ్చర్యపోతాం.

13 మరియు 14 వచనములకు మధ్య ఉన్న వ్యత్యాసమును అతిశయోక్తితో చెప్పాం. విజయోత్సవ ఊరేగింపును నడిపించే సేనా నాయకుడుగా తనను తాను పౌలు చిత్రించుకొనలేదు. ఖైదీలలో ఒకడుగా "విజయోత్సవములో" నడిపింపబడినవాడుగా ఉన్నాడు. విజయోత్సవ వేడుకలో ఒక ఖైదీగానే అతడు "ఎల్లప్పుడు" బహిరంగంగా ప్రదర్శింపబడ్డాడు. అతడు పరిచర్యద్వార, దేవుని జ్ఞానమును "వ్యాపింపచేస్తున్నాడు." ఈ విజయోత్సవ వేడుకలో ఖైదీ పాత్రను కలిగినందుకు కృతజ్ఞతగలవాడై "దేవునికి స్తోత్రము" అని గట్టిగా చెప్పుటకు నడిపింపబడ్డాడు.

దేవుని విజయోత్సవ వేడుకలో పౌలు పాత్రను గ్రహించినయెడల, ఈ 13 మరియు 14 వచనాల మధ్య ఉన్న సంబంధము విషయమై నెవ్వెరపోము. 1:8-11 మరియు 2:1-13లలో వివరించిన బాధ మరియు వేదనతో కూడిన పరిచర్య మూలంగా దేవుని విజయోత్సవ వేడుకను పౌలు చూడ గలుగుతున్నాడు. సంఘము పట్ల తనకుగల చింత అపజయమునకు

కారణము కాదని, అయితే అది విజయములతో అంతమయ్యే నాటకములోని ఒక భాగమని పౌలుకు తెలుసు. అందువల్ల అతడు ఖైదీగా ఉండుటను ఉత్తమమని ఎంచాడు.

దేవుని విజయోత్సవ వేడుకలో పౌలు తన పాత్ర విషయమై జ్ఞప్తియందు ఉంచుకోదగిన శక్తివంతమైన రూపచిత్ర వివరణను 1 కొరింథీయులకు 4:9నందు ఉపయోగించాడు: "మరణదండన విధింపబడినవారమైనట్టు దేవుడు అపొస్తలులమైన మమ్మును అందరికంటే కడపట ఉంచియున్నాడని నాకు తోచుచున్నది. మేము లోకమునకును దేవదూతలకును మనుష్యులకును వేడుకగానున్నాము." "వేడుకగా" అనే మాటకు గ్రీకు పదము *theatron* అని. పౌలు వాక్యమును మనము యిలా అనువదించవచ్చు, "మనము ఈ ప్రపంచమునకు వేడుకగానున్నాము." సిలువ వేయబడిన యేసును చూచిన వారికి యేసు తననుతానే "వేడుకగా" కనపరచుకొన్నాడని ఈ మాటలు జ్ఞాపకం చేస్తున్నాయి. ఆయన సమాజమునకు మాదిరిగా మరణించాడు మరియు వినయమునకు చిహ్నంగా నిలిచాడు. 1 కొరింథీయులకు 4:9నందు పౌలు చెప్పిన మాటలు, క్రీస్తుని సేవకుడైనవాడు యేసుతో పాలుపంచుకొంటూ, "వేడుకగా" ఉంటాడని తెలుపుతున్నాయి.

పౌలు పరిచర్య క్రీస్తు మరణములో అతడు పాలుపొందుటను చిత్రీకరిస్తుందని పౌలు వెల్లడించాడు. అది 2 కొరింథీయులకు వ్రాసిన పత్రికలోని ముఖ్యమైన చర్చనీయాంశాలలో ఒకటై ఉంది. అతనిని "ఎల్లప్పుడును" దేవుడు విజయోత్సవముతో నడిపించినలాగు, పౌలు అతని శరీరమందు యేసు మరణమును "ఎల్లప్పుడు" భరించుచున్నాడు (4:10). అతడు క్రీస్తు "బలహీనతను" (13:4; పోల్చు 11:10) పంచుకొనుటకు యిష్టపడుతున్నాడు. కాని అపొస్తలుని బలహీనతయే ముఖ్యమైన చర్చనీయాంశమైతే, బలహీనతయందు దేవుని బలముంది అనే క్లెయిమ్ ఈ అంశమును వెంబడిస్తుంది: "బలహీనతలయందు … 'శక్తి పరిపూర్ణమగుచున్నది, … నేనెప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను' " (12:9, 10). వాస్తవానికి, పౌలు దేవుని ఖైదీగా ఉన్నందున, దేవుని విజయోత్సవ వేడుక అతనికి వ్యథగా ఉంది.

"… ఆయనయందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము" అని మనం అరచి చెప్పడంలో పౌలు వెళ్లబుచ్చిన లోతైన భావం మరియు అనుభవం లోపించే అవకాశం ఉంది. సందర్భముతో నిమిత్తం లేకుండ వాక్యము యొక్క స్ఫూర్తిని మనము అనుభవించలేము. దేవుని సేవించునప్పుడు మనకు ఎదురైయ్యే వేదనలను తొలగించే విజయములను మనము వెదకుతాం. సిలువ వేదననుండి కలిగిన విజయమును కాక చౌకబారు మరియు ఉద్రేక పూరితమైన విజయములను కోరుచున్నాం. విజయమునకు మాదిరిని సిలువనుండి కాక బజారునుండి తెచ్చుకొంటాం. పౌలు ప్రకటించిన అసాధారణమైన విజయం, సిలువనుండి కలిగిన క్రైస్తవుని ఉన్నతమైన విజయం.

మనం సంఘ బాధ్యతను స్వీకరించినప్పుడు తొలుతగా మనం ఎదుర్కొనవలసిన అనేక సమస్యల తాకిడికి విస్మయులమౌతాం: సంఘములో శాంతిని నెలకొల్పడం, నిరాసక్తులైన క్రైస్తవులకు ప్రయాసపడి చేయవలసిన పరిచర్య, ఇక ఉత్తేజపరచని దైనందిక విధులు ఇవన్నీ విజయోత్సవానికి ఊరేగింపులా అనిపించవు. ఈ పనులు మనకు వేదనను బాధను కలిగిస్తాయి. కాని కృతజ్ఞతనందివ్వని ఈ పనులలో కూడా దేవుని శక్తి మనలను అనుసరిస్తుందని పౌలు సూచిస్తాడు. మనం కూడా విజయోత్సవంలో ఒక పాత్రను నెరవేరుస్తున్నాం.

అనేక సందర్భాలలో, ఈ విజయ సూచనలను వినియోగించక పోయినా మన పరిచర్యలు విజయోత్సవ ఊరేగింపులో భాగమనే నిరీక్షణతో మనం జీవిస్తుంటాం. ప్రతి క్రైస్తవ నాయకుడు తాను పాలుపంచుకుంటున్న ఏ విజయ నిశ్చయతనైనా ప్రశ్నించగల అనుమానములను మరియు నిరుత్సాహములను ఎదుర్కొంటూ ఉంటాడు. మనం నమ్మిన ప్రజలు నిరుత్సాహపరుచవచ్చు, యితరులను ప్రోత్సహించుటలో పెట్టు ప్రయాసకు బాహాటంగా కనిపించే ఫలితాలు లేకపోవచ్చు. అయితే నిజమైన ఆనందమును కలుగజేయు విజయ సమయములు రావచ్చు. నిజానికి, "మనలను నిరంతరం విజయోత్సవముతో నడిపించుచున్న దేవునికి స్తోత్రములు" అనే కృతజ్ఞత వచనం అతని బాధాభరిత కథను భంగం చేసింది. ఏలయనగా, పౌలును కొరింథీయులు నిరాశపరచలేదనే శుభవర్తమానం (7:5) తీతు తెచ్చినందున ఆఖరికి విశ్రాంతిలేని పౌలు ఆత్మకు నెమ్మదిని ప్రోత్సాహాన్ని కలుగజేసిందని అతడు ఎరుగును. అతడు యిలా అన్నాడు, "... అతడు మా ఆత్మభిలాషను మీ అంగలార్పును నా విషయమై మీకు కలిగిన అత్యాసక్తిని మాకు తెలుపుచు, ... గనుక నేను మరి ఎక్కువగా సంతోషించితిని" (7:7). పౌలు ప్రయాసకు తగిన ఫలితములను చూచుటవలన అతని పరిచర్యకు సంతోషం కలిగింది.

## క్రీస్తు యొక్క పరిమళం

ఈ విజయోత్సవ ఊరేగింపు అసాధారణమైన దృశ్యం. అది సంతోషపరచు దృశ్యాలతో ప్రదర్శించబడు సైనిక ప్రదర్శనలాంటిది. బలమైన సందేశము చాటించుటకు ఒకేరకమైన దుస్తులను, పద్ధతులను పాటించు సైనిక దళములాంటిది. "ప్రదర్శనములతో" పాటు విజయ "వాసనను" కలిగియుంది. గాలితో కలిసిన ధూప సువాసన ప్రజలకు విజయపు వర్తమానమును అందించింది. ఆయన పరిచర్యలోని "విజయపు వాసన" గాలిలో కలిసివుందని చెప్పుటకు ఈ దృశ్యం పౌలును అనుమతించింది మరియు అందులో పౌలు ముఖ్యమైన పాత్రను ప్రదర్శించుచున్నాడు.

పరిమళ వాసనల ప్రతిబింబములు బైబిలులోను మరియు యూదుల సాహిత్యములోను ముఖ్యమైన పాత్రను వహించాయి. కొన్నిసార్లు, దేవుని వాక్యం పరిమళ వాసనతో పోల్చ బడింది. ఇంకను కొన్ని సందర్భములలో, దేవునికి అర్పించు అర్పణలు ఇంపైన సువాసనగలవని చెప్పబడింది (చూడు ఆదికాండము 8:21; నిర్గమకాండము 29:18; లేవీయకాండము 1:9) క్రీస్తు బలి, "పరిమళ సువాసనగా" ఉండుటకు దేవునికి అర్పించిన అర్పణయని క్రొత్త నిబంధన చెప్పింది (ఎఫెసీయులకు 5:2). 14వ వచనము ప్రకారం, "క్రీస్తుని గూర్చిన జ్ఞానము యొక్క సువాసన" ప్రపంచమంతట వ్యాపించుచున్నది. ఎక్కడైతే యేసును గూర్చిన కథ చెప్పబడుతుందో అక్కడంతా ఈ "విజయపు సువాసన" ఉంది. ఆయన సిలువ వర్తమానం క్రైస్తవులకు రక్షణార్థమైన దేవుని శక్తి (1 కొరింథీయులకు 1:13, 25; పోల్చు రోమీయులకు 1:14–17). ఈలాగు వ్యాపించిన పరిమళము నశించువారికి మరణా ర్థమైన మరణపు వాసనగా ఉన్నా (2:16), రక్షింపబడువారికి జీవార్థమైన జీవపు వాసనగా ఉంది (2 కొరింథీయులకు 2:16).

ఇటువంటి మనస్సున నాటబడిన ప్రతిబింబం ద్వారా పౌలు ప్రపంచంలోనే ముఖ్యమైన అంతిమ సందేశమైన సిలువ కథను ప్రకటించుటకు యిష్టపడ్డాడు. ఎందుచేతనంటే,

ఇది మరణము, జీవము మరియు ముఖ్యమైన నిత్యమైనవాటికి సంబంధించినది, పోల్చి చూచినప్పుడు నేడు జరుగుచున్న విజయోత్సవ ఊరేగింపు ప్రదర్శనలు అల్పమైనవి.

2 కొరింథీయులకు వ్రాసిన పత్రిక యొక్క అంశం, వార్తాహరుడు మరియు అనిర్ణయాత్మక సంఘటనలో అతని పాత్ర. ఈ తీవ్రమైన పరిచర్య కొనసాగించుటకు పౌలు బలహీనుడని, సామర్థ్యం లేనివాడని నిజాయితీ చాలినంతగా లేనివాడని అతని విరోధుల నిందారోపణలకు ప్రత్యుత్తరమిస్తూ, పౌలు ప్రతివాదన చేస్తున్నాడు. యేసు మాత్రమే దైవికమైన పరిమళము కాడనే విషయం పౌలు ఎరిగియున్నాడు. కొన్నిసార్లు, అతడు ఫిలిప్పీయులకు చెప్పినట్టు, మన కొద్దిపాటి కానుకలు మరియు బహుమానములు దేవునికి "యింపైన సువాసనయు" "యిష్టమైన యాగములునై" యున్నవి (ఫిలిప్పీయులకు 4:18). మన జీవితమంతయు దేవునికి "సజీవ యాగముగా" (రోమీయులకు 12:1) ఉండును. పౌలు ఈ విషయమును తనను గూర్చి ఫిలిప్పీయులకు 2:17లో వివరిస్తూ, "మరియు మీ విశ్వాసయాగములోను దాని సంబంధమైన సేవలోను నేను పానార్పణముగా పోయబడినను, …" అని సజీవ చిత్రరూపంలో చిత్రించాడు. క్రీస్తు సువార్తికుడు పానార్పణముగా పోయబడతాడు.

పౌలు యొక్క నిజాయితీని మరియు నమ్మకత్వాన్ని ప్రశ్నించినవారికి, దేవుని విజయోత్సవ ఊరేగింపులో తనకు ముఖ్యమైన పాత్ర ఉందని చెప్పడం పౌలు యొక్క అశ్చర్యకరమైన క్లెయిమ్ అయివుంది. "మా ద్వారా సువాసనగల" క్రైస్తవ కథను దేవుడు కనపరుస్తున్నాడు (*osme,* 2:14) మరియు క్రైస్తవులు క్రీస్తు "సువాసనగా" ఉన్నారు (*euodia,* 2:15). సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించు ప్రతి స్థలమందు పౌలు యితరులకొరకు పానార్పణముగా పోయబడుతున్నాడు, తన ప్రభువుతో కూడ "విజయపు వాసనను" మరియు దేవునికి ఆరోపించు పరిమళ వాసనను పౌలు పొందుచున్నాడు.

ఒక గొప్ప విజయోత్సవ ఊరేగింపులో దేవుని సాధనగా ఉండడం ఊహించలేని ఆధిక్యత. దానినను సరించి పౌలు ఇందుకుగాను [*hikanos*] ఎవడు తగినవాడు? అని ప్రశ్నించాడు. "ఎవ్వడూ తగినవాడు కాదని" అనేది స్పష్టమైన జవాబు. తనకు అసాధ్యమైన దాని విషయములో అధిక బాధ్యతను వహించిన వానినుండి ఈ ప్రశ్న వచ్చింది. దేవునికి పరిమళ వాసనగా ఉండడము భయంకరమైన బాధ్యతను స్వీకరించుట అని అతడు ఎరుగును. పౌలు తన స్వంత జవాబును 3:5, 6లో యిస్తున్నాడు: "… మా సామర్థ్యము [*hikanotes,* అక్షరార్థంగ, "చాలినంత"] దేవునివలన కలిగియున్నది. ఆయన మమ్మును క్రొత్త నిబంధనకు … పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము కలిగించియున్నాడు."

## చిల్లర వర్తకులము కానందులకు

పౌలు తన పక్షమున వాదించకపోతే దేవుని పరిమళ వాసనను వ్యాపింపచేయుటలో అతని ప్రత్యేక స్థానమును గూర్చి చెప్పియుండేవాడు కాదు. 2:17లో చూపిన విధముగా, దేవుని వాక్యమును "చిల్లర వస్తువులను వీధులలో తిరుగుచు అమ్ముకొనువానిలాంటి వాడు" అనే నిందారోపణలకు జవాబు యిచ్చుట అతని అసలైన పనిగా ఉంది. పౌలు యొక్క నిరాకరమును తెలుపు ఈ వాక్యము, ప్రతి క్రైస్తవ నాయకుడు తన విశ్వాస పాత్రను గూర్చిన సందేహాన్ని గెలవాలని తెలుపుతుంది.

పౌలు వాడిన "కలిపి చెరిపెడు" (*kapeleuontes*) అనే పదము టోకు వ్యాపారి వద్ద

కొని వస్తువులను లాభముకొరకు అమ్మే చిల్లర వ్యాపారిని సూచించు సాధారణ పదం. వస్తువు యొక్క గుణమును గూర్చి వక్రీకరించి చెప్పి తరుచుగా ఎక్కువ లాభమునకు చిల్లర వ్యాపారి ప్రయత్నిస్తాడు గనుక, "చిల్లర వర్తకుడు" అనే ప్రయోగం ఆ అర్థమును తెలుపుతుంది. కొన్నిసార్లు సందేశమును పలచన చేసి, కల్పించి అమ్ముకొన్న ఉపదేశకులను సూచించుటకు ఆ భావమును తాత్వికులు ఉపయోగించారు. కావున చిల్లర వ్యాపారములో "చిల్లర వర్తకులు" ఉన్నట్టు సత్యము బోధిస్తున్నామని చెప్పుకొను "చిల్లర వర్తకులు" ఉన్నారు. తాను అమ్ముతున్న వస్తు విషయములో వ్యక్తిగత నిశ్చయత లేకపోడం చిల్లర వర్తకుని యొక్క లక్షణం. అతని ఆత్మ సమర్పణ కాక, దురాశ, ఆత్యాశ అతనిని విషయవస్తువు దగ్గరకు నడిపించింది.

The New English Bible 2:17 యిలా సరిగా అనువదించింది: "దేవుని వాక్యమును మేము వీధులువెంట తిరుగుతూ అమ్మేవారం కాదు." వాక్యమును అమ్ము చిల్లర వర్తకులు ఉన్నారనడములో ఏ సందేహమూ లేదు. ఆలాంటి వారు క్రీస్తు కథను అమ్ముకొని దానివలన లాభం సంపాదించాలని ఎదురు చూస్తుంటారు. తమ్ము తామే "అమ్ముకొనువారు" ఎల్లప్పుడు ఉంటువుంటారు. ఏ పనిలో ఉన్నారో ఆ పనిని గురించిన భయం, ఆశ్చర్యాన్ని కోల్పోయిన మనుష్యులలో ఆలాంటి స్థితి ఉంటుంది. దేవుని పని విషయములో "విజయపు వాసన" దృష్టిని పోగొట్టుకొనిన యెడల మన సువార్త పరిచారకులు యితర పనివారితో సమానంగా ఉంటారు. విజయోత్సవ ఊరేగింపులో దేవునిచే పట్టబడిన ఖైదీలుగా తమను తాము చూచుకొనువారు లాభమునకు "దేవుని వాక్యమును" అమ్ముటకు ఆలోచించడం ఉండదు.

## ముగింపు

మన కాలములోని పరిచర్య విషయమై కీడునెంచు స్వభావముగలవారికి యిచ్చు జవాబు ఏమనగా, దేవుని సంకల్పములో మన స్థానమును గూర్చిన దృష్టిని కలిగియుండుట దేవుని సేవకుల వ్యక్తిగతమైన త్యాగమువలన పరిమళముగల కథ వ్యాపిస్తూ ఉంది. మనము ఏదో ఒక అల్పమైన సాహసకార్యములో పాల్గొనుట లేదు. జీవ మరణముల సువాసనను వ్యాపింప చేస్తున్నాం. మనం పంచుకొను బాధ మరియు దుఃఖం క్రీస్తు సిలువలో పాలుపొందుటయే. మరియు మితిగల పరిధిలో మనకు అనుగ్రహించిన పాత్ర ఏ రకమైన ఫలితమును చూపించకపోవచ్చు. అయితే, అది "ప్రతి స్థలమందు" (2:14) క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను వ్యాపింప జేయుటలోని భాగమయివుంది.

మనుష్యులు వారు చేస్తున్న పనియందు ఏ విధమైన మహిమను చూడలేక పోయి నట్టయితే వారు చిల్లర వర్తకులులాంటివారుగా ఉంటారు. క్రీస్తు సేవలో నిజముగా "పట్ట బడినవారు" సువార్తను అమ్మే సరుకులులా పరిగణించరు. వాక్యము విజయోత్సవంగా ఊరేగించునదైయుండి దాని సేవలోనికి మనలను లాగగలిగితే "వాక్యమును అమ్ముటకు" ఆలోచించం. క్రైస్తవుడు తనకంటె గొప్పదైన కారణమును బట్టి "పట్టబడి" మరియు "ఖైదీగా తీసుకొని పోబడుతున్న" చిహ్నంగలవాడు. ఈ కథ వర్తకులు సరుకులను కొని అమ్మేటువంటిది కాదు. క్రైస్తవుడు తన నడవడివలన తాను ఈ కథవలన బంధింపబడిన వాడని తెలుపుతున్న "క్రీస్తు సువాసనయైయున్నాడు."